# మంచి ఉద్దేశము చెడ్డదయింది

## మత్తయి 15:1-6; మార్కు 7:1-5, 9-13,

## పరిశీలన

తరాల మధ్య అంతరం అనేది సహజంగా ఉంటుంది. వృద్ధులకు తమ పూర్వీకుల యొద్దనుండి వచ్చిన ఆచారాలు పట్టింపుగా ఉంటాయి. యువ తరం వాటిని పట్టించుకోని పరిస్థితి కలుగుతుంది.

ఇది కేవలం సమాజ పరిధుల్లో మాత్రమే గాక, మతంలో కూడా ఉంటుంది. కొంత మందికైతే, "పారంపర్యమైనదేదైనా," సహజంగా పరివర్తనం చెందాలి, మరికొంతమంది గతంలో వాటిని గట్టిగాపట్టుకుంటారు. క్షేమకరమైన జ్ఞానయుక్తమైన తటస్థమార్గం ఏదైనా ఉందా? అలాగైతే, అది ఏమి? పారంపర్యాలు ఎప్పుడు మంచివిగా ఉంటాయి. ఎప్పుడు అవి చెడ్డగా ఉంటాయి? మనం జీవించే ఈ విపరీతమైన ప్రపంచంలో, చాలా తక్కువ ప్రశ్నలు ఎక్కువ కీలకమైనవై యుంటాయి.

బైబిలుల్లో పారంపర్యాచారాలను గూర్చి మత్తయి 15, మార్కు 7లో దీర్ఘంగా చర్చించబడ్డాయి. పెద్దల పారంపర్యాచారాలను అతిక్రమించుతున్నట్టు నేరం ఎదుర్కొన్నప్పుడు, వారిని సమర్థించడానికి ప్రభువు పూనుకున్నప్పుడు యిది జరిగింది. ఈ రెండు లేఖన భాగాలను పలుకోణాలనుండి చూడవచ్చు,[1] అయితే యిప్పుడు ప్రతిపాదింపబడిన ప్రశ్నలకు ఈ ప్రసంగంలోను తరువాత దానిలో నుండి జవాబులను కనుగొందాం.

సిద్ధపరచడానికి యివి కష్టమైన ప్రసంగాలు. పారంపర్యాన్ని ఎప్పుడు గట్టిగా పట్టుకుంటాం దాన్ని పోనియ్యడానికి ఎప్పుడు యిష్టపడతామో తెలిసికొనడం అంత తేలికైన సంగతి కాదు. ఏదియేలాగున్నా, ప్రభువైన యేసు చేత ఖండింపబడిన పారంపర్యాచారాల నుండి మనం దూరమైన వారము కాదనే చెప్పాలి. ఈలాటి ప్రసంగాలు[2] స్వపరీక్షకొరకు ఎదురు చూస్తాయి.

### పారంపర్యము చెడ్డదైయుండవచ్చు

### (మత్తయి 15:1, 2; మార్కు 7:1-5)

ఒక రోజు క్రీస్తు కపెర్నహూములో బోధిస్తున్నారు,[3] పరిసయ్యుల గుంపు ఆయన చుట్టు పోగయ్యారు. వీరు ఆయనను వెంటాడుతున్న సాధారణమైన పరిసయ్యులు కారు[4] ఆయన చావును త్వరపెట్టడానికి యెరూషలేము నుండి ప్రత్యేకంగా – గొంతుకు[5] ఉరిగా ఉండునట్టు తర్కించుటకు పంపబడిన పరిసయ్యులు.[6] క్రీస్తు సబ్బాతును ఉల్లంఘిస్తున్నాడనేది ప్రతిక్రియగా కానప్పుడు[7] వారు ఒక క్రొత్త నేరాన్ని మోప ప్రయత్నిస్తున్నారు.

"నీ శిష్యులు చేతులు కడుగు కొనకుండ భోజనము చేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమును అతిక్రమించుచున్నారని అడిగిరి" (మత్తయి 15:2).

### "పారంపర్యాచారం" నిర్వచింపబడింది

క్రీస్తుపై మోపిన నిందను నీవు తెలిసికోవాలంటే, యింతకు ఆ పెద్దల పారంపర్యాచారమేమో, పరిసయ్యులకు అది ఎందుకు ముఖ్యమో మనము ఎరుగవలసిన అవసరత ఉంది. పారంపర్యాచారము అనేది ఒక సంయుక్త గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. దానికి "అప్పగించబడింది" అని అర్థం.[8] "అప్పగింపబడిన నియమావళి" మత్తయి 15:2ని Goodspeed తర్జుమా చేసింది.[9]

బైబిల్లో ఈ పదం అక్కడక్కడ దేవుని నుండి "అందింపబడిన" ఉపదేశమును (అంటే, దైవ ప్రేరేపిత ఉపదేశాన్ని; 1 కొరింథీ. 11:2; 2 థేస్స. 2:15; 3:6) సూచించడానికి ఉపయోగింపబడింది. ఎక్కువ తరచుగా, మనుష్యులచేత అప్పగింపబడిన ఆచార వ్యవహారాలను అది సూచిస్తుంది (మత్తయి 15:2, 3, 6; మార్కు 7:3, 5, 8, 9, 13; గలతీ. 1:14; కొలస్సీ. 2:8). ట్రూత్ ఫర్ టుడేలో ఈ పదం "మనుష్యుని పారంపర్యం," "దైవ ప్రేరేపితము కాని పారంపర్యాన్ని" సూచించడానికి ఉపయోగింపబడింది. ఈ ప్రసంగంలోను, తరువాత దానిలోను "పారంపర్యము" అనేది బహు సామాన్యమైన అర్థంతో మనుష్యునినుండి కలిగిన దానిని సూచింప ఉద్దేశించాను.

"పెద్దల పారంపర్యాచారలను" గూర్చి పరిసయ్యులు మాట్లాడారు. "పెద్దలు" అనేది సమాజమందిరపు అధికారులను సూచించదు (లూకా 7:3[10]), కాని ధర్మశాస్త్రముపై నిపుణులుగా ఉండిన పూర్వికులను సూచిస్తుంది.[11] శతాబ్దాల తరబడి, గౌరవింపబడిన యూదుల బోధకుల భావార్థాలను, ధర్మశాస్త్ర నిర్ణయాలను గూర్చి వ్యాఖ్యానిస్తూ ఉండేవారు. ఇవి "నోటి చట్టము" లేక "పారంపర్యము" అనే ఈ ఉపదేశాలు చెప్పుకోదగినంత పరిమణానికి ఎదిగాయి.[12]

మోషే, రాసిన ధర్మశాస్త్రంతో[13] పాటు, "నోటి శాస్త్రం" గూడా యిచ్చాడని, ఆ "నోటి శాస్త్రము" ఈ గొప్ప బోధకులచే అప్పగింపబడిందని పరిసయ్యులు ఉపదేశిస్తారు. ఈ పారంపర్యం ధర్మశాస్త్రమంతగా, లేక ధర్మశాస్త్రం కంటెను ఎక్కువ బద్ధునిగా చేస్తుందని పరిసయ్యులు తలంచుతూ ఉండేవారు. Warren Wiersbe పారంపర్యం మీద పెట్టిన ప్రాధాన్యతను యిలా చూపాడు:

> రబ్బీ ఎలీయాజర్ యిలా అన్నాడు: "పారంపర్యానికి వ్యతిరేకంగా లేఖనాలను వివరించే వానికి రాబోయే లోకంలో పాలులేదు." టాల్మడ్‌లో యూదుల పారంపర్యాల కూర్పయిన మిష్నా యిలా రికార్డు చేసింది: లేఖనాన్ని కాంట్రాడిక్ చేసే దానికన్నా రబ్బీల స్వరానికి వ్యతిరేకంగా ఉపదేశించడం ఎక్కువైన నేరమైయుంటుంది.[14]

ఈ "పరంపరగా" వచ్చే చట్టాలు ధర్మశాస్త్రం చుట్టు కట్టిన "కంచెలను కుంటారు" : పారంపర్యాన్ని ఉల్లంఘించని వాడు ధర్మశాస్త్రాన్ని ఎన్నడు ఉల్లంఘించదు

అనేది భావన. ఆదిలో యిది అంత తప్పుగా తోచలేదు. అయితే నియమాలు వేలకొలదిగా ఉన్నాయి. వాటిలో సదుద్దేశము తప్పు దారిపట్టింది.

**"పారంపర్యం" కోరేది**

భోజనం చేయక ముందు చేతులు కడుగుకొనడం అనే "పారంపర్యం" మంచి మాదిరియే. చట్టపరమైన అపవిత్రతను గూర్చి పాతనిబంధన చాలా ఎక్కువగా చెప్తుతుంది (లేవీ. 11-15; సంఖ్యా. 19 చదువు). "అపవిత్రత" అనేది ఆరోగ్యానికి సంబంధించింది కాదు నరుడు దేవుని సమీపించడం అనేదానికి సంబంధించింది. వైదిక కర్తలు అపవిత్రతను తొలిగించడానికి సంబంధించి ప్రక్షాళనములు కూడా చేర్చబడ్డాయి.[15] అసలైన చట్టాలే చాలినంత చిక్కుగా ఉంటాయి. అయితే శతాబ్దాలలో వాటికి మనుష్యులు యింకా కొన్ని చేర్చుతూనే వచ్చారు. ఆచారపూర్వక అపవిత్రత, అచారపూర్వక ప్రక్షాళనములు కాలక్రమంలో లెక్కింపలేనన్ని చేర్చబడ్డాయి.[16]

"అపవిత్రము" అనడానికి పరిసయ్యులిచ్చిన అంశాలు, పరిస్థితుల జాబితా దాదాపు అంతం లేనిదనే చెప్పాలి. పైగా, "అపవిత్రత" అనేది మరొకనికి అంటుకొనేదిగా ఉంటుంది – నీకు యిష్టమైతే, ఉదాహరణకు, చుంచు లాంటి అపరిశుద్ధ జంతువు ఒక పాత్రను తాకినట్టయితే, ఆ పాత్ర "అపవిత్రము." ఆ పాత్రలో ఉన్నదేదైనా అపవిత్రమే. ఆ పాత్రలోనిది ఎవరైనా తింటే, ఆ వ్యక్తి "అపవిత్రుడైపోతాడు." "అపవిత్రుడైన" ఆ వ్యక్తిని తాకే ఏ వ్యక్తియైనా "అపవిత్రుడవుతాడు." ఇంకా అలా, ఈ చక్రం తిరుగుతునే ఉంటుంది.

అందువలనే మార్కు ఈ విషయాన్ని యిలా నొక్కి చెప్పాడు: "పరిసయ్యులును యూదులందరును[17] పెద్దల పారంపర్యాచారమును బట్టి చేతులు కడుగుకొంటేనే కాని భోజనము చేయరు" (మార్కు 7:3). తర్జుమా చేయబడిన గ్రీకు పదంలోని అక్షరార్థం "జాగ్రత్తగా," "గుప్పిలిలో,"[18] విస్తారమైన ప్రక్షాళనపు కర్మకాండను గూర్చి *The Life and Times of Jesus The Messiah* లో Alfred Edersheim, రాశాడు. ఇక్కడ కొన్ని వివరాలనిచ్చారు:

> ప్రక్షాళనములు ఎంత తరచుగా, మరియు జాగ్రత్త ఎంతగా తీసికొనబడిందంటే నీళ్లు మరొక దానికి ఉపయోగించబడలేదు ... పెద్ద పాత్రలు, తొట్లు సాధారణంగా ఈ పనికే ఉపయోగించబడ్డాయి ... వీటి నుండి నీళ్లు తీసేది అలవాటు ... గుడ్డు పెంకుతో ఒకటిన్నర పరిమాణంలో నీళ్లు తీసికొని ఆ నీళ్లు రెండు చేతులమీద పోయబడతాయి... చేతులు పైకెత్త బడతాయి, ఆ నీళ్లు మనికట్టువరకు కారేలా, చేతులు సంపూర్ణంగా కడుగబడినట్టు నిర్ధారించడానికి ... అలా చేతులవలన మలినమైన నీళ్లు తిరిగి వేల్ల మీదికి కారనియ్యకూడదు. అలాగే, ప్రతి చెయ్యి మరొకదాని (పిడికిలి)తో రుద్దాలి, అలా రుద్దబడిన చేయి కడుగబడినదై యుంటుంది.[19]

మార్కు యింకను యిలా గుర్తించాడు: "మరియు వారు సంతనుండి వచ్చినప్పుడు, నీళ్లు చల్లుకుంటేనేగాని భోజనము చేయరు" (మార్కు 7:4ఎ). సంతలో అనేక విషయాలు వారిని అపవిత్ర పరచియుండవచ్చు. వారు అపవిత్రుడైన అన్యజనునితో సహా

తాకబడియుండవచ్చు. లేదా అపవిత్రుడైన అన్యజనుని తాకిన దుమ్ము వారి మీద పడియుండవచ్చు! వారు సంత వీధినుండి యింటికి చేరుకున్నప్పుడు, వారు కేవలం చేతులు కడుగుకొనుట మాత్రమే కాదు; వారు తమ దేహమంతటిని కడుగుకొంటుండే వారు. అంటే, వారు భోజనం చేయకముందు స్నానం చేసే వారు.

మార్కు యింకను యిలా అన్నాడు: "ఇదియుగాక గిన్నెలను, కుండలను, ఇత్తడి పాత్రలను నీళ్లతో కడుగుట[20] మొదలగు అనేకాచారములను వారనుసరించెడివారు" (మార్కు 7:4బి). ఇలా కడిగేది శుభ్రతకొరకు కాదు సుమీ, అది ఆచార సంబంధమైన పవిత్రత కొరకు. ఈలాటి చట్టాలు అసంఖ్యాకములు, నమ్మశక్యంకానంత చిక్కుతో పెనవేసుకున్నాయి.

### "పారంపర్యాచారం" అలక్ష్యం చేయడం

దీని నంతటిని మనస్సులో ఉంచుకొని, అపొస్తలుల పట్టింపు లేని జీవిత విధానానికి పరిసయ్యులు ఎంతగా విభ్రాంతి పొందారో నీవు ఊహించవచ్చు. అపొస్తలులకు కనీసం తింటానికి కూడా సమయం లేదు (మార్కు 6:31). అలాటప్పుడు, దీర్ఘమైన ఆచారపు ప్రక్షాళనలు, పారంపర్యాచారాల గుండా వెళ్లడం సాధ్యపడదు. పంటచేలలో గుండా వెళ్లేటప్పుడు కంకులు తుంచుకొని చేతులతో నులుపుకొని నోటిలో పోసికొనేవారు (మత్తయి 12:1-8).[21] గనుక, పరిసయ్యులు దాని చూచినప్పుడు, "ఆయన శిష్యులలో కొందరు అపవిత్రమైన చేతులతో, అనగా – కడుగని చేతులతో భోజనము చేయుట చూచిరి" (మార్కు 7:2). వారు ప్రభువును యిలా అడిగారు, "నీ శిష్యులెందుకు పెద్దల పారంపర్యాచారము చొప్పున నడుచుకొనక, అపవిత్రమైన చేతులతో భోజనము చేయుదురని ఆయననడిగిరి" (మార్కు 7:5).

## పారంపర్యాచారము[22] చెడ్డదైనప్పుడు
## (మత్తయి 15:3-6; మార్కు 7:9-13)

స్వనీతిపరులు, తమ్మును తామే సేవించుకునే పరిసయ్యుల[23] పట్ల ప్రభువు తన సహనాన్ని కోల్పోయారు. వారి నేరారోపణను కాదనడానికిగాని, వారికి నేరుగా బదులివ్వడానికి గాని ఆయన[24] పట్టించుకోలేదు సరిగదా, ఆయన వారి మీద నేరస్థాపనచేయడానికి వెనుకాడలేదు:

> అందుకాయన – మీరును పారం పర్యాచారము నిమిత్తము దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించుచున్నారు? – తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను. మీరైతే– ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి – నావలన నీకేది ప్రయోజనకరమగునో అది దేవార్పితమని చెప్పిన యెడల అతడు తన తండ్రినైనను తల్లినైనను ఘనపరచనక్కర లేదని చెప్పుచున్నారు. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు (మత్తయి 15:3-6).[25]

ఆదిలో, పారంపర్యాచారములోని ఉద్దేశం ధర్మశాస్త్రం చుట్టు కంచెవేయడం, మోషే ధర్మశాస్త్రం మీరకుండునట్టు చూడడమని నేను ముందుగా ప్రస్తావించాను. అయినా, కాలం గడిచే కొద్ది, క్రొత్త నియమాలు పొందడం వలన, అసలైన న్యాయ విధులకు అవి చాలా తక్కువ సంబంధం కలిగినవిగా మారిపోయాయి. చివరికి అవి ఆ న్యాయవిధులకు లేక ఆజ్ఞలకు భిన్నంగా మారాయి.

**చెడ్డదైన పారంపర్యాచారం**

దీనికి క్రీస్తు ఎన్ని ఉదాహరణలైనా యివ్వగలిగియుండే వారే (మార్కు 7:13బి). అయితే కేవలం ఆయన ఒక్కదాని మీదనే నిలిచారు: “తలిదండ్రులను ఘనపరచమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించు[26]వాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను”[27] (మత్తయి 15:4). ఈ ఆజ్ఞలలో మొదటిది, అసలైన పది ఆజ్ఞలలో ఒకటి (నిర్గమ. 20:12; ద్వితీయో. 5:16). రెండవది, పది ఆజ్ఞలను వివరించుతూ వర్తింపజేసిన దానిలోనిది (నిర్గమ. 21:17; లేవీ. 20:9). తల్లిదండ్రులతో అనుకూల ప్రతికూలములైన సంబంధాలను ఈ రెండు ఆజ్ఞలు తెలుపుతున్నాయి: అతడు తన తండ్రిని, తల్లిని గౌరవించి అభినందించాలి. వారు వృద్ధులైనప్పుడు వారి అవసరతలను అతడు తీర్చువాడై యుండాలి. (సామె. 23:22; 1 తిమోతి 5:8లను చూడు). అగౌరవాన్ని సూచించే దేనినైనా అతడు చేయకూడదు.

విచారకరంగా, మనుష్యుడు కల్పించిన పారంపర్యాచారం ప్రాధాన్యం పొందింది. అది ఆ ఆజ్ఞలను నిరర్థకం చేస్తూ తన్ను నిందించే వారి వైపు ప్రభువు కన్నులను నిలిపాడు:

> మీరు మీ పారంపర్యాచారమును గైకొనుటకు దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాకరించుదురు. – నీ తలిదండ్రులను ఘనపరచవలెననియు, తండ్రినైనను తల్లినైనను దూషించువానికి మరణ శిక్ష విధింపవలెననియు మోషే చెప్పెను గదా. అయినను మీరు – ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి – నావలన నీకు ప్రయోజనమగునది ఏదో అది కొర్బాను, అనగా దేవార్పితమని చెప్పిన యెడల, తన తండ్రికైనను తల్లికైనను వానిని ఏమియు చేయనియ్యక మీరు నియమించిన మీ పారంపర్యాచారమువలన దేవుని వాక్యము నిరర్థకము చేయుదురు. ఇటువంటివి అనేకములు మీరు చేయుదురని చెప్పెను (మార్కు 7:9-13ఎ).

“కొర్బాను” అనేది ఆరామి పదం, అంటే, అర్పణ లేక కానుక అని అర్థం. తన కున్న దానిలో కొంత భాగము “కొర్బాను” అని ఒక యూదుడు మొక్కుకోవచ్చు – అది దేవునికి సమర్పింపబడిన కానుకైయుంటుంది. ఇవి (ఈ రాబడులు) తన మరణం వరకు తన స్వాధీనంలోనే ఉండిపోవచ్చు – తన మరణ సమయంలో ఆ ఆస్తియంతా దేవాలయ సొత్తుగా మారిపోతుంది – అతడు జీవించినంత కాలం అవి ముట్టకూడనివిగా చూడాలి.[28] ఒక మనుష్యుడు అలాటి వ్రతం చేసినట్టయితే, తన తల్లికి గాని తండ్రికిగాని అతడు ఏమి చేయకుండ పరిసయ్యులు చూస్తారట. ప్రభువు చెప్పేది అది. రబ్బీయులకు ఒక సామెత ఉంది: “తల్లిదండ్రులకు అది కష్టం, అయితే ధర్మశాస్త్రం తేటగానే ఉంది, ప్రమాణాలు నిలుపుకోవలసిందే.”[29]

దీన్ని నీ మనస్సులో చిత్రించుకో: ఒక తల్లీ తండ్రీ తన కుమారుని యింటికి వచ్చారనుకుందాం. తల్లి ఏడుస్తుంది. తండ్రి చింతాక్రాంతుడై యున్నాడు. వారు వచ్చి తలుపు తట్టారు. వారి కుమారుడు వచ్చి తలుపు తెరిచాడు. అప్పుడు వారు, "మేము సమస్తం పోగొట్టుకున్నాం,[30] నీవే మా చివరి నిరీక్షణ. నీవు మాకు సహాయం చేయనట్టయితే, మేము బిక్షమెత్తుకోవాలి లేక ఆకలితో చావాలి" అని దుఃఖంతో అడిగారు. ఆ యువకుడు వారిని తృణీకారంతో చూచాడు: వారు అతని తల్లిదండ్రులు అతని వారు లోకంలోనికి తెచ్చారు, చిన్నతనమంతా పెంచారు, పోషించారు. అయినా, అతడు వారితో యిలా అన్నాడు: "సారీ, నేను మీకు సహాయం చేయలేను. నా ముసలి వయస్సు కొరకు నేను దాచుకున్న కొంతసొమ్ము ఉంది. ఇటీవల పరిసయ్యుడొకడు వచ్చి, కొర్బానుగా ఈ ద్రవ్యాన్ని తీర్మానించుకొంటే కలిగే ఆర్థిక మేలులను గూర్చి నాకు వివరించాడు. కాబట్టి, మీరు వెళ్లిరావచ్చు! మీ అవసరతలను తీర్చు కొనడానికి మార్గమేదైనా వెదకుకొనండి. డబ్బు అడగడానికి మరలా మీరు ఈ చుట్టూ కనబడవద్దు!" అని అన్నాడు. అలా అంటూ, తన తలుపును తటాలున మూసివేశాడు.

అలాటి దృశ్యం చిత్రించడానికి నాకే తడబాటుగా ఉంది. ప్రభువు జీవితకాలంలో, ఈలాటి సంఘటనలు జరిగాయి. ఈ నేరారోపణను ప్రభువు ఈ మాటలతో ముగిస్తున్నారు: "మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు" (మత్తయి 15:6బి). "ఇటువంటివి అనేకములు మీరు చేయుదురని చెప్పెను"[31] అని మార్కు సూచించాడు (మార్కు 7:13బి).

## శ్రేష్ఠమైన పారంపర్యాచారాలు

పారంపర్యాచారములు తమంతట తామే తప్పుడువి కానవసరం లేదని యిక్కడ ఆగి గుర్తించవలసియుంది – అవి మానవుడు కల్పించిన పద్ధతులైనా సరే. ప్రభువు అంగీకారంతో మానవ పారంపర్యాచారాల్లో దేవుని ప్రజలు నిలిచియున్నట్టు బైబిలు ఉదాహరణలున్నాయి. యూదుల జీవితాలతో ప్రభువు కలిసియున్న వాటిని గూర్చి ఆలోచించు – వారి వివాహాలలో, వారి సమాధి కార్యక్రమాలలో – ఆలయ ప్రతిష్టపండుగకు క్రీస్తు హాజరైన సంగతిని గూర్చి ఆలోచించు (యోహాను 10:22). ఆ పండుగ క్రొత్త పాత నిబంధనల మధ్యకాలంలో ప్రారంభమయ్యింది.[32]

పారంపర్యాచారాలు మన జీవితాల్లో ప్రాముఖ్యమైన పాత్ర వహిస్తూ ఉంటాయి. అవి మన జీవితాలను కొనసాగిస్తాయి మనం పోగొట్టుకున్న విలువలను నిలిపి మంచి రుచిని కలిగిస్తాయి. ఇటీవల కాలంలో, ఒక వ్యక్తి మానసిక క్షేమానికి "వేళ్లు" ముఖ్యమై యుంటాయని సాంఘీక శాస్త్ర వేత్తలు నొక్కి చెప్పారు. దేవుని చిత్తాన్ని ఉల్లంఘించనంత కాలం స్థానిక సంఘాలతో కూడా పారంపర్యాలను అనుసరించడంలో తప్పులేదు.

## కాదనలేనంత చెడ్డవైన పారంపర్యాచారాలు

పారంపర్యాచారము ఎప్పుడు చెడ్డదైయుంటుదన్న ప్రశ్నను తిరిగి వేసుకుందాం.

"వ్యక్తపరచబడిన దేవుని ఆజ్ఞను, ఒక పారంపర్యాచారము ఉల్లంఘించినప్పుడు" అన్నీ ప్రభువు తొలి జవాబును మనం చెప్పవచ్చు. వారి పారంపర్యాచారము నిమిత్తము పరిసయ్యులు దేవుని ఆజ్ఞను వారు అతిక్రమిస్తున్నారని క్రీస్తు తెలిపారు (మత్తయి 15:3). వారి పారంపర్యాచారము నిమిత్తము దేవుని ఆజ్ఞను వారు ప్రక్కన పెట్టారు (మార్కు 7:9). ఈ విధంగా వారు తన పారంపర్యాచారము నిమిత్తము దేవుని వాక్యమును నిరర్థకం చేస్తున్నారు (మత్తయి 15:6; మార్కు 7:13). పరిసయ్యులను ప్రభువు "వేష ధారుల"ని పిలిచారు (మత్తయి 15:7; మార్కు 7:6). ఎందుకంటే, పెద్దల పారంపర్యా చారాలను అపొస్తలులు ఆచరించడం లేదని నిందిస్తూ, వారే దేవుని ఆజ్ఞలకు లోబడనొల్ల కున్నారు!

మత సంబంధముగా, నాకు నేనుగా ఆలోచించుకోవాలని నేను నేర్చుకున్నాను. పైగా, నేను జీవించే చోట స్వతంత్రమైన ఆలోచన ప్రోత్సహింపబడుతుంది. గనుక, పరిసయ్యులతో ప్రభువు అన్నమాటలను నేను అభినందించడానికి పది సంవత్సరాలు నేను ఆస్ట్రేలియాలో నివసింపవలసి వచ్చింది. అక్కడ పలుకుబడి గలిగిన సంఘాలన్నీ దాదాపు పూర్తిగా పారంపర్యాచారలతో నింపబడియుంటాయి.[33] ఆ మత శాఖలు సంఘపరమైన అధికారము కొరకు పారంపర్యాచారాలను అనుసరిస్తారు. దీనితో బైబిలు అధికారం బలహీనపరచబడుతుంది (2 తిమోతి. 3:16, 17ను చదువు). చిన్న పిల్లల బాప్తిస్మమును గూర్చిన పారంపర్యాచారం – బాప్తిస్మంపై బైబిలు ఉపదేశాన్ని తీసివేస్తుంది (మార్కు 16:15, 16). ప్రత్యేక దినముల కొరకైన పారంపర్యాచారము, సమాజముగా కూడుట మానక అనే (హెబ్రీ. 10:25) ఆజ్ఞను రద్దుచేస్తుంది. J. W. McGarvey యిలా వ్రాశాడు: "అది ఒకటి కాక పోవచ్చు ... (బయలుపరచబడిన దేవుని చిత్తానికి) చేర్చడమైనా లేక మార్పు చేయడమైనా ఎక్కువగా గాని తక్కువగా గాని ఒక ఆజ్ఞ నిరర్థకమవుతుంది."[34]

## ముగింపు

మానవుడు చేసే ఏ పారంపర్యాచారమైనా, దేవుని వాక్యాన్ని లోబడకుండ చేసినట్లయితే అది తప్పని మనలో ఎక్కువ మంది అంగీకరిస్తారు. అయినా, క్రీస్తు తన నేరారోపణను నిలుపలేదు. వచ్చే ప్రసంగ ప్రకటనలో, తన పఠనం ఎక్కువ వ్యక్తిగతం చేయబడుతుంది–ఒక పారంపర్యాచారం మంచిదా చెడ్డదా అని తీర్మానించుకునే యింకా రెండు విధానాలు క్రీస్తు యిచ్చారు. ఈ ప్రసంగంలో నీవు ఏమి గుర్తుపెట్టుకొనక పోయినా, నీవు ఈ గొప్ప సత్యాన్ని గ్రహించావని నేను నిరీక్షిస్తున్నా: దేవుని ఆజ్ఞలకు లోబడడంలో మనలను ఏదియు తొలిగించ రాదు. నీవు యింకను క్రైస్తవుడవు కానట్టయితే, దేవుని ఏర్పాటుకును, తేటైన ఆజ్ఞలకును లోబడు. యేసునందు విశ్వాసముంచు, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందు, నీ అంతరంగంలో దాగిన విశ్వాసాన్ని నోటితో ఒప్పుకో. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందు (నీట ముంచబడు) (యోహాను 3:16; అపొ. 17,30; రోమా 10:9, 10; అపొ. 2:38; గలతీ; 3:26, 27). నీవు నమ్మకస్థుడువుగా ఉండని

దేవుని బిడ్డవైతే, నీ మొదటి ప్రేమను పునరుద్ధరించాలని నా మనవి (గలతీ. 6:1; యాకోబు 5:19, 20; అపొ. 8:22; యాకోబు 5:16).

దేవుని యొద్దకు వచ్చుటకు అనేక మార్గాలున్నాయనే అబద్ధాన్ని అపవాది అమ్మి వేశాడు. అయితే "నేనే మార్గము"నని ప్రభువు అన్నారు (యోహాను 14:6).[35] నిశ్చయమైన దేవుని వాక్యానికి బదులు మానవ ఉపదేశాలను నిలుపకు!

## నోట్సు

పారంపర్యాచారాల మీద ప్రభువు ఉపదేశాన్ని పూర్ణంగా వివరించడానికి నేను ప్రయత్నిస్తున్నందున, యిది రెండు భాగాల ప్రసంగమయింది. నీవు దీన్ని ఈ విధంగా విడిచిపెట్టవచ్చు. మొదటి భాగాన్ని ఆదివారం ఉదయం, రెండవ భాగాన్ని ఆదివారం సాయంత్రం ప్రసంగించవచ్చు. ఈ రెండింటిని కలిపి నీవు ఒకే ప్రసంగంగా కూడా చేసికోవచ్చు. నీ శ్రోతలకు ఏది వర్తిస్తుందో దాన్ని నొక్కి చెప్పవచ్చు.

నీ ప్రసంగానికి పారంపర్యాచారం–సత్యము అనే ఒక చార్టును తయారు చేసికోవచ్చు. నీకు సహాయపడే కొన్ని ఆలోచనలు యిక్కడ ఉన్నాయి:

**పారంపర్యాచారము** మనుష్యులనుండి (దుర్వినియోగం చేసినప్పుడు)
మనుష్యులను సంతోషపెడుతుంది (గలతీ. 1:14 చూడు)
వెలుపట దానిని నొక్కి చెప్పుతుంది
అది పైపైననే ఉంటుంది
ఆచార కర్మలను నొక్కి చెప్పుతుంది
వ్యర్థమైన మాటలను పుట్టిస్తుంది
వాక్యాన్ని తొలిగించుతుంది
బంధకం చిక్కుకుంటుంది

**సత్యము** దేవునినుండి (ఉపయోగించినప్పుడు)
దేవుని ఆనందింపజేస్తుంది
అంతరంగపు స్థితిని నొక్కి చెప్పుతుంది
అది ప్రాథమికమైనది
నీతిని నొక్కి చెప్పుతుంది
మార్పునొందిన జీవితాలను తెస్తుంది
వాక్యాన్ని మహిమ పరచుతుంది
స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది (యోహాను 6:31, 32)

## సూచనలు

[1]గతపాఠంలో యితర పదాలు అవుట్‌లైన్ చేయబడ్డాయి. [2]గతంలోని పారంపర్యాచారాలను వ్యతిరేకించేవారు రేపటి పారంపర్యాచారాలను స్థాపించడంలో బిజిగా ఉన్నారు. వారు చెప్పిందే రైటనే మొండి తనంలో తమ అభిప్రాయాలను నిలుపబూనుకున్న వారిని నేనెరుగుదును. [3]అయిదు వేలమందికి ఆహారంపెట్టి, నీళ్లమీద నడచిన తరువాత ప్రభువు కపెర్నహూమునకు వచ్చారు (మత్తయి 14:15–33); యోహాను 6:17, 59 ఈ అద్భుతాలు చేసిన తరువాత ఆయన కపెర్నహూమునకు వచ్చినట్టు సూచిస్తుంది. [4]ఈ పరిసయ్యులను గూర్చి మీ ప్రాంతంలోని వాడుక పదం ఉపయోగించు. [5]వివరించిన పదం సొంత వివరణగలది. [6](1) పరిసయ్యులు ఆయనను చంపడానికి సాకులు వెదకుతున్నారు (యోహాను 5:18; 7:1) (2) ఆయనపై నిందవేయడానికి పరిసయ్యులు యెరూషలేమునుండి పనికట్టుకొని వచ్చారు. వీరిని "shock troops from the capital" అని R. C. Foster పిలిచాడు (*Studies in the Life of Christ* [Grand Rapids, Mich.: Baker House, 1971], 664). [7]"క్రీస్తు జీవితం, భాగం 2లో" "తుఫాను సమకూడుతుంది" అనే పాఠమును రివ్యూ చేయుము. క్రీస్తు శత్రువులు విజయం సాధించ లేని యితర నేరాలను కూడా ఆయన మీద విసిరారు. [8]సంయుక్త గ్రీకు పదం *Paradosis* అంటే, ప్రక్కనే; *dosis* అంటే – "యిచ్చుట." గ్రీకు పండితుల ప్రకారం *Paradosis* "అంటే – "ఇతరులకు అందించబడినది" అని అర్థం. W. E. Vine, *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*, ed. John R. Kohlenberger III with James A. Swanson [Minneapolis: Bethany House Publishers, 1984], 1159-60.) In మార్కు 7:13లో నామ వాచకము–క్రియా వాచకము కూడా ఉపయోగించబడ్డాయి. "మీరు అప్పగించిన మీ పారంపర్యాచారలు" అని NASB తర్జుమా చేసింది. [9]Edgar J. Goodspeed and J. M. Powis Smith, *The Short Bible: An American Translation* (New York: Modern Library, 1933), 347. [10]ఈ సంచికలో "ఇబ్బందికరమైన ఆటంకాలా లేక ప్రయోజనకరమైన తాత్కాలిక నిలుపుదలా?" అనే పాఠమును చూడు.

[11]మత్తయి 19:3–9ని మనం చదువునప్పుడు Hillel and Shammai అనే యిద్దరు మనుష్యులను చర్చించుదాం. [12]క్రీ.శ. మూడవ శతాబ్దంలో ఈ పారంపర్యాలు సమకూర్చబడ్డాయి–మిష్నా అనే గ్రంథం రూపంలో మూడవ శతాబ్దముగిసే సరికి యింకా Talmud అని పిలువబడే పెద్ద గ్రంథమయ్యేవరకు పెంచబడింది. The Talmud అనేది అధికార పూర్వక మయ్యిందిగా నేటికిని యూదుల రబ్బీలు భావిస్తారు. [13]ఆయా మత శాఖల గుంపులు–తమ ఆచారాలు అపొస్తలుల నుండి సంఘంచే వారికి యిప్పించబడ్డాయని నమ్ముతాయి. [14]Warren W. Wiersebe, *The Bible Exposition Commentary*, vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 134. [15]ఉదాహరణకు, లేవీ. 15:5–8, 10–12 చూడు. గుడారంలోనికి ప్రవేశింపక ముందు యాజకులు కడుగుకోవాలి (నిర్గమ. 30:19; 40:12). [16]మత్తయి 23:4లో "మోయశక్యముకాని బరువులు మనుష్యుల మెడమీద పెడతారని" ప్రభువు పరిసయ్యులను నేరస్థులుగా ఎంచారు. ఈ భారంగల మనుష్య పారంపర్యాచారములు క్రీస్తు ప్రతిపాదించినప్పుడు ఆయన మనస్సులు ఉండియుండవచ్చును. [17]పరిసయ్యుల ప్రభావం ఎంతగా ఉంటుందంటే – వారి పారంపర్యాచారములు దైనిక కర్మకాండచర్యలు యూదా ప్రజలందరిలో వ్యాపించినట్టున్నాయి. [18]ఈ నిర్వచనం NASB center columnలో ఉంది. [19]Alfred Edersheim, *The Life and Times of Jesus the Messiah*, New Updated Version (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 482. [20]"ప్రక్షాళనము" అని తర్జుమా చేయబడిన పదం "ముంచడం" అని అర్థమిచ్చేదాని నుండి వచ్చింది.

[21]ఈ సంభవానికి ముందు 5000 మందికి ఆహారం పెట్టబడింది. వారందరు చేతులు కడుగుకొనకుండ భోజనం చేసినట్టే గదా. [22]పారంపర్యమంటే – నా భావం మనుష్యుల పారంపర్యాచారమని. [23]వారిని వేషధారులని ఆయన పిలిచారు (మత్తయి 15:7). వారు దానికి అభ్యంతరపడ్డారో, లేదో (మత్తయి 15:12–14) అనే దానిని ఆయన పట్టించుకోలేదు. [24]వారు మోపిన నేరానికి తరువాత ఆయన బదులిచ్చారు. అది ఆలకించుతూ, గమనించుతూ ఉన్న జనసమూహము యొక్క ప్రయోజనం కొరకు (మత్తయి 15:10, 11; మార్కు 7:14–16); అయితే ఆయన నేరుగా పరిసయ్యులతో మాట్లాడినప్పుడు అలా చేయలేదు. [25]మత్తయి మొదట ప్రభువు యొక్క నేరారోపణను దాఖలు చేసి ఆ తరువాత యెషయా కొటేషన్ను ఉపయోగించాడు. మార్కు దీన్ని కొంచెం మార్పుగా ప్రదర్శించాడు. [26]"మోషే చెప్పెను" అని మార్కు వ్రాశాడు (మార్కు 7:10). తాను ధర్మశాస్త్ర మిచ్చినప్పుడు దైవ ప్రేరేపితంగా అతడు మాట్లాడినట్టు ప్రభువు దాన్ని బలపరచుతున్నారు. [27]ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. అందులో తల్లిదండ్రులను శపించునట్టు లేదు. [28]ఆస్తి సాంకేతికంగా దేవునికి

చెందినదైనా, తాను జీవించినంత కాలము ఆ వ్యక్తి దానిని ఉపయోగించుకోవచ్చునని కొందరు ఊహించారు. [29]Quoted in Vine, 232 పాత నిబంధన రూలేమంటే–ప్రమాణాలు నెరవేర్చాలి. (సంఖ్యా. 30 చూడు). [30]ఒకనికి సొంతమైనదంతా పోయే అవకాశముంది (మత్తయి 6:19); అది నేడును సాధ్యమే.

[31]సబ్బాతును గూర్చి కొన్ని అర్థంలేని చట్టాలను చేసినట్టు ముందుగానే గమనించాం. "క్రీస్తు జీవితం, భాగం 2లో" "తుఫాను సమకూడుతుంది" అనే పాఠమును రివ్యూ చేయుము. [32]యూదుల పండుగలు అనే చార్టు, "క్రీస్తు జీవితం. భాగం 1లో" చూడు. [33]నేనుండే స్థలంలో సంఘాలు అదే పారంపర్యాచారాన్ని బట్టి బంధింపబడియున్నారు. [34]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or a Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 396. [35]వాస్తవానికి గ్రీకు భాషలోనే ఈ ఒత్తి పలకడం ఉంది.